సామర్లకోటలో భారీ వర్షం

ప్రజాశక్తి - సామర్లకోట

నైరుతి రుతుపవనాలు ప్రభావంతో సామర్లకోట పట్టణ, మండలాల్లో బుధవారం సాయంత్రం భారీవర్షం కురిసింది. వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఇంకా పలు కాలనీలో డ్రెయినేజీలు పొంగి పొర్లి వర్షపు జలాలు రోడ్డుపైకి చేరాయి. దీంతో పెద్దఎత్తున రోడ్లపై నీరు నిలిచి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. సామర్లకోట నుంచి పెద్దాపురం వెళ్లే ప్రధాన రహదారిలో సుధా ఆయిల్ మిల్లు సమీపంలో మేజర్ డ్రెయిన్ పొంగి జలాలు రోడ్డుపైకి చేరుకుని ప్రవహించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు.



సామర్లకోటలో భారీగా పడుతున్న వర్షం

స్థానికేతరులకు పట్టం

వలస నేతల్ని ఆదరించిన ఓటర్లు స్థానికులకు తప్పని పరాభవం

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

సంచలన రాజకీయాలకు కేంద్ర బిందువైన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రజలు ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఊహించని తీర్పు నిచ్చారు. టిడిపి, జనసేన కూటమికి క్లీన్ స్వీప్‌ను అందించారు. మూడు జిల్లాల్లో మొత్తం 21 అసెంబ్లీ స్థానాలతో పాటూ మూడు పార్లమెంటు స్థానాలను కట్టబెట్టారు. కూటమి దెబ్బకు అధికార వైసిపి పత్తాలేకుండా పోయింది. ఆ పార్టీ కోలు కుంటుందా? లేదా? అనే స్థితికి చేరింది.

ప్రతిసారీ వినూత్న తీర్పులతో ఆకట్టుకునే జిల్లా ప్రజలు ఈసారీ పలువురు కొత్త వారికి, యువతకు అవకాశం ఇచ్చారు. తొలిసారిగా కొందరు ప్రజాప్రతినిధులు చట్టసభల్లో అడుగిడబోతున్నారు. మొదటి సారి పోటీ పడిన వారితో పాటూ, గత ఎన్నికల్లో పరాజయం పాలైన వారు సైతం ఈసారి విజయ ఢంకా మోగించారు. ఇదిలా ఉండగా జిల్లాలో పలు నియోజకవర్గాల్లో వలస నేతల్ని ఆదరించడం ఆనవాయితీగా మారిపోయింది. ఈసారి ఎన్నికల్లో కూడా కొన్ని నియోజకవర్గాల్లో స్థానికేతరుల హవా కొనసాగింది. నేపథ్యంలో ఆయా నియోజకవర్గాల్లో ఓట్లరు స్థానికుల్ని విస్మరిస్తున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో స్థానికేతరులు విజయ దుందుభి మోగించారు. ఇతర నియోజకవర్గాలకు చెందిన నేతలు కొన్ని సమీకరణాలు నేపథ్యంలో ఆయా నియోజకవర్గాల్లో పోటీ చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. పిఠాపురం, తుని, పెద్దాపురం, రామచంద్రపురం, కొవ్వూరు, నిడదవోలు, రాజానగరం, రాజమండ్రి రూరల్ నియోజకవర్గాల్లో స్థానికేతరులే పోటీ చేసి విజయం సాధించారు.

కోనసీమకు చెందిన నిమ్మకాయల చినరాజప్ప 2014 ఎన్నికల్లో పెద్దాపురం నుంచి పోటీ చేసి 75,914 ఓట్లను సాధించి చంద్రబాబు కేబినెట్‌లో హెూం, ఉపముఖ్యమంత్రి హోదాల్లో పనిచేశారు. 2019లోనూ 66,750 ఓట్లను సాధించి విజయం సాధించారు. 2024లోనూ ముచ్చటగా మూడోసారి రాజప్పకు ఇక్కడ ప్రజలు పగ్గాలు అప్పగించారు. ఈసారి ఏకంగా లక్షకు పైగా ఓట్లను ఆయన సాధించారు. వైసీపీ అభ్యర్థి దవులూరి దొరబాబుపై 40,451 మెజారిటీతో గెలుపొందారు. పిఠాపురంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా స్థానికేతరుడే. ఆయనకు 1,34,394 ఓటర్లు మద్దతుగా నిలిచారు. 70,279 ఓట్ల మెజార్టీతో ఘన విజయం అందించారు. 2009 ఎన్నికల నుంచి ఇక్కడ స్థానికేతరుల హవా సాగుతోంది. యనమల రామకృష్ణుడు కుమార్తె దివ్య మైదుకూరు నియోజకవర్గ మాజీ ఎంఎల్ఎ పుట్టా సుధాకర్‌యాదవ్ కోడలు. ప్రస్తుతం బెంగుళూరులో నివాసముంటున్నారు. ప్రస్తుతం ఆమె తుని నుంచి టిడిపి అభ్యర్థిగా బరిలో నిలిచి విజయాన్ని దక్కించుకున్నారు. 97,206 ఓట్లను సాధించిన ఆమె మంత్రి దాడిశెట్టి రాజాను మట్టికరిపించారు.

రాజమహేంద్రవరం సిటీకి చెందిన గోరంట్ల బుచ్చియ్యచౌదరి రాజమహేంద్రవరం రూరల్ నుంచి మూడోసారి కూడా గెలుపొందారు. ఈ ఎన్నికల్లో 1,29,060 ఓట్లను సాధించిన ఆయన మంత్రి చెల్లుబోయిన వేణుపై విజయఢంకా మోగించారు. 64వేలకు పైగా ఆధిక్యత సాధించారు. గోపాలపురం నియోజకవర్గానికి చెందిన ముప్పిడి వెంకటేశ్వరరావు కొవ్వూరు నియోజకవర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. అలాగే రాజమండ్రికి చెందిన కందుల దుర్గేష్ జనసేన అభ్యర్థిగా నిడదవోలు నుంచి పోటీ చేసి 33,304 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

పి.గన్నవరం మండలం ఊడిమూడికి చెందిన గిడ్డి సత్యనారాయణ ఉద్యోగ రీత్యా హైదరాబాద్‌లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు. అప్పుడప్పుడూ మాత్రమే సొంతూరు వచ్చేవారు. ఈ ఎన్నికల్లో ఆయన జనసేన అభ్యర్థిగా పి.గన్నవరం నుంచి పోటీ చేసి 96,108 ఓట్లను సాధించారు. వైసిపి అభ్యర్థిపై 33,367 మెజారిటీతో విజయం సాధించారు. రాజోలు నుంచి పోటీ చేసిన రిటైర్డ్ ఐఎఎస్ అధికారి దేవ వరప్రసాద్ జనసేన నుంచి పోటీ చేసి విజయం సాధించారు. పుట్టి పెరిగింది ఇక్కడే అయినా ఎక్కువగా ఆయన ఇతర ప్రాంతాల్లోనే ఉన్నారు. జనసేన కార్యాలయంలో పనిచేశారు. జనసేనలో కీలకంగా మారడంతో రాజోలు టిక్కెట్‌ను దక్కించుకోవడమే కాక మాజీ మంత్రి గొల్లపల్లిపై 39,011 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అమలాపురంలో వైసిపి యూత్ లీడర్‌గా పని చేసిన వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురం నియోజకవర్గంలో టిడిపి నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఆయన 97,652 ఓట్లను సాధించారు. 26,291 మెజార్టీతో వైసిపి అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్‌పై గెలిచారు.

కాకినాడ పార్లమెంటు స్థానానికి జనసేన అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తూర్పుగోదావరి జిల్లా కడియంకు చెందిన వారు. ఆయన టీ టైమ్ అధినేత. తొలుత పిఠాపురం నంచి పోటీచేయాలని అనుకున్నా ఆ స్థానంలో పవన్‌కల్యాణ్ పోటీకి దిగడంతో కాకినాడ ఎంపీగా బరిలోకి దిగారు. 7,29,699 ఓట్లను సాధించారు. వైసిపి అభ్యర్థి చలమలశెట్టి సునీల్‌పై 2,29,491 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. హైదరాబాద్‌కి చెందిన పురంధేశ్వరి రాజమహేంద్రవరం ఎంపీ స్థానానికి బిజెపి తరపున పోటీ చేసి విజయం సాధించారు. 7,26,515 ఓట్లను సాధించి వైసిపి అభ్యర్థి గూడూరి శ్రీనివాస్‌పై 2,39,139 మెజారిటీని దక్కించుకున్నారు. ఇలా ఆయా నియోజకవర్గాల ప్రజలు వలస నేతల్ని ఆదరించడం ప్రతీ ఎన్నికల్లోనూ పరిపాటిగా మారింది.

ఎన్నికల సామాగ్రి తరలింపుపై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ నివాస్

ఇవిఎంలను సక్రమంగా భద్రపరచాలి

ప్రజాశక్తి - కాకినాడ

సాధారణ ఎన్నికలు-2024 నిర్వహణలో వినియోగించిన ఇవిఎం, వివిప్యాట్స్, ఇతర ఎన్నికల సామాగ్రిని సక్రమంగా భద్రపరచాలని జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ అధికారులను ఆదేశించారు. సార్వత్రిక ఎన్నికల నిర్వహణ కాకినాడ జిల్లాలో సక్రమంగా, ప్రశాంత వాతావరణంలో పూర్తికావడంతో అధికారులు ఎన్నికల సామాగ్రిని భద్రపరిచే ప్రక్రియ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో బుధవారం జెఎన్‌టియులో ఉన్న ఇవిఎంలు, వివిప్యాట్స్, ఇతర ఎన్నికల సామాగ్రిని ఆయన నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల సమక్షంలో తరలి స్తున్న ప్రక్రియను జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్‌రెడ్డి, ఇతర ఎన్నికల అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ పక్కన ఉన్న ఇవిఎం గోదాంలో భద్రపరుస్తున్న ఇవిఎంలు, వివిప్యాట్‌లను, జిల్లా ఖజానా కార్యాలయంలో భద్రపరుస్తున్న ఇతర ఎన్నికల సామాగ్రిని ఆయన పరిశీలించారు. జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తైన అనంతరం ఎన్నికల సామాగ్రిని జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సురక్షితంగా భద్రపరచడం జరుగుతుందన్నారు. అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ఎన్నికల సామాగ్రి అంతటిని సక్రమంగా భద్రపరచాలన్నారు. ఇవిఎంలు, వివిప్యాట్‌లను కలెక్టరేట్ పక్కన ఉన్న ఇవిఎం గోదాంలో ఆయా నియోజకవర్గాల వారిగా భద్రపర చాలన్నారు. అదేవిధంగా ఇతర ఎన్నికల సామాగ్రిని జిల్లా ఖజానా కార్యాలయంలో భద్రపరచాలన్ని ఆయన అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో డిఆర్ఒ డాక్టర్ డి.తిప్పే నాయక్, కాకినాడ ఆర్‌డిఒ ఇట్ల కిషోర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

నెహ్రూకు అభినందనల వెల్లువ

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేట ఎంఎల్‌ఎగా విజయం సాధించిన జ్యోతుల నెహ్రూకు పలువురు అభినందనలు తెలిపారు. బుధవారం ఉదయం అన్నవరం సత్యనారాయణ స్వామి దేవాలయాన్ని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం స్థానిక పార్టీ కార్యాలయానికి ఆయన చేరుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న టిడిపి, జనసేన పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కార్యాలయానికి చేరుకుని ఆయనకు అభినం దనలు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున రావడంతో పార్టీ కార్యాలయం కోలాహలంగా మారింది.

జ్యోతులకు అభినందనలు తెలుపుతున్న నాయకులు, అభిమానులు

'వైసిపికి ప్రతిపక్ష హోదా లేదు'

ప్రజాశక్తి - కోటనందూరు

రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా లేకుండా పోయిందని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు అన్నారు. బుధవారం స్థానిక తేటగుంట టిడిపి కార్యాలయంలో ఆయన కుమార్తె యనమల దివ్య విజయం సాధించిన సందర్భాన్ని పురష్కరించుకుని టిడిపి నాయకులు, కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని అన్నారు రాష్ట్ర ప్రజలు చిన్న వయస్సులోనే జగన్‌కు ఇచ్చిన మంచి అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవడంలో విఫలం అయ్యారని విమర్శంచారు. అందుకు ప్రతిఫలమే ఇటు వంటి ఘోర ఓటమి అని అన్నారు. అవినీతి, అక్రమాలు, మూర్ఖత్వంతో అధికారానికి దూరం అయ్యారని అన్నారు. ఐదేళ్ల పాలనలో ప్రజలకు పెట్టిన కష్టాలను తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. తన రాజకీయ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి కూడా ఇంత దారుణంగా ఓడిపోవడం చూడలేదన్నారు. ఈ ఎన్నికల్లో జగన్‌కు కనీసం ప్రతిపక్ష నాయకుడిగా ఉండేందుకు కూడా అంగీకరించకుండా ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు.

ప్రకృతి రక్షణతోనే జీవరాశుల మనుగడ

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ప్రకృతి పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కొరకు కృషి చేస్తున్న వాలంటీర్లను సత్కరించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

కాకినాడలో...ప్రకృతి రక్షణతోనే జీవరాసుల మనుగడ సాధ్యమని జిల్లా అటవీ శాఖ అధికారిణి ఎస్.భరణి అన్నారు. బుధవారం స్థానిక వివేకానంద పార్క్‌లోని గ్రంథాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యాశాఖ, అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన పర్యావరణ పోటీల్లో విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో 183 మంది విద్యార్థులు 154 మంది తల్లితండ్రులు, పర్యావరణ అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భరణి మాట్లాడుతూ వ్యవసాయంలో రసాయనిక ఎరువులు వాడకాన్ని తగ్గించాలని తెలిపారు. పరిరక్షణ అనేది ప్రతి మనిషి జీవితంలో ఒక భాగం కావాలన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమానికి కాకినాడ ఉపవిద్యాశాఖధికారి కె.వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కమ్యూనిటీ మొబలైజేషన్ ఆఫీసర్ చామంతి నాగేశ్వరరావు, జిల్లా సైన్స్ అధికారి ఎం.శ్రీనివాస్ వినీల్, ఇస్రో విశ్రాంతి శాస్త్రవేత్త వై.శివప్రసాద్ మాట్లాడారు. అటవీశాఖ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఇంద్రజాలకులు జీవశాస్త్ర ఉపాధ్యాయులు విఎస్‌వి. రమణమూర్తి పర్యావరణపై చేసిన ఇంద్రజాలం ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. ప్రముఖ పప్పెట్రీ శిక్షకులు పిల్లి గోవిందరాజులు 'మన పర్యావరణం' అనే అంశంపైన చేసిన పప్పెట్రి షో అందర్నీ అలరించింది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కాకినాడ అధ్యక్షులు గోపి కాశీవిశ్వనాథ్, కార్యదర్శి అరిగెల బాబి, గ్రంథాలయ అధికారి ములంపాక శ్రీనివాసరావు, జాతీయ బాలల సైనిక్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, ఫారెస్ట్ సెక్షన్ అధికారి ఎం.నాగార్జున, వైల్డ్‌లైఫ్ బయాలజిస్ట్ డి.మహేష్ బాబు, ఎన్.వీరభద్రరావు పాల్గొన్నారు. **కాకినాడ ఆదిత్యలో...**స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు 'భూమి పునరుద్దరణ, ఎడారీకరణ మరియు డ్రాఫ్ట్ రేస్‌లైన్స్' అనే అంశంపై మాట్లాడారు. ప్లాస్టిక్ రహిత సమాజంవైపు అడుగులు వేయాలని, పర్యావరణం పట్ల నిర్లక్ష్య ధోరణి విడనాడాలన్నారు. అనంతరం విద్యార్థులు కోరింగ అభయారణ్యంలో కాకినాడ అటవీ శాఖ ఏర్పాటు చేసిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ సదస్సులో పాల్గొన్న విద్యార్థులను జిల్లా అటవీ శాఖ అధికారి భరణి అభినందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిల్ సత్యనారాయణ, ఇన్‌ఛార్జ్ మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి.తేజేశ్వరరావు, ఎల్.దివాకరరావు, అధ్యాపకులు, వాలంటీర్లు పాల్గొన్నారు. **కాకినాడ రూరల్‌లో...**మన భూమి, మన భవిష్యత్ పర్యావరణంలో మానవుడు కూడా ఒక భాగం అనేది ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలని సోషల్ ఫారెస్ట్రీ డిఎఫ్ఒ ఎస్.అనూషా అన్నారు. బుధవారం స్థానిక వాకలపూడి శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం ఆశ్రమ ప్రాంగణంలో ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు అధ్యక్షత వహించగా, డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ ఫోరమ్ జడ్జి చక్కా సుశి, సోషల్ ఫారెస్ట్రీ డిఎఫ్ఒ ఎస్.అనూష, ఈషా ఉమెన్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు డాక్టర్ రమాదేవి, పిఆర్‌జిసి రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ కె.వీరభద్రరావు పాల్గొని ఆశ్రమ ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం డిఎఫ్ఒ అనూషా జెండా ఊపి పర్యావరణ పరిరక్షణ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ వేదిక ఫంక్షన్ హాల్ సర్పవరం జంక్షన్ మీదుగా బోటు క్లబ్ వరకూ కొనసాగింది. ఈ సందర్భంగా చక్కా సుశి, నిర్వాహకులు కాకినాడ లక్ష్మి, అనిశెట్టి సత్యవతి మండా మోహనకృష్ణ, కె.వీరభద్రరావు, పేరూరి బాబ్జీ, దాట్ల శ్రీదేవి, చిర్ల లలిత, రెడ్డి సూర్య ప్రభావతి, వనుము మణి, కేశనకుర్తి సత్తిబాబు, షేక్ అమీర్ భాషా తదితరులు పాల్గొన్నారు. **సామర్లకోటలో**...పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని పలువురు అన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవ కార్యక్రమం స్థానిక రైల్వే స్టేషన్, బచ్చు ఫౌండేషన్ ఉన్నత పాఠశాల, వేట్లపాలెం జడ్‌పి ఉన్నత పాఠశాల, పట్టణంలోని నీలమ్మ చెరువు వద్ద వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో జరిగింది. ఆయా ప్రాంతాల్లో మొక్కలు నాటారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సామర్లకోట రైల్వే స్టేషన్ సుపరిండెంటెంట్ శ్రీధర్, రైల్వే వైద్యులు డాక్టర్ చెన్నకేశవ రెడ్డి, ఎంఇఒ-1 వై.శివరామకృష్ణయ్య, బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జ్ హెచ్‌ఎం వి.రాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎఎల్‌వి.కుమారి, కె.శ్రీనివాస్, రైల్వే చీఫ్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ కళ్యాణి, ఐఒడబ్ల్యూ రవికాంత్, తదితరులు పాల్గొన్నారు. **పెద్దాపురంలో...**పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో నిర్వహిస్తున్న వేసవి శిబిరంలో బుధవారం పర్యావరణ పరిరక్షణపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. 80 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. చిల్డ్రన్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు బుద్దా శ్రీనివాస్ విద్యార్థులతో పర్యావరణాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈపోటీలను డ్రాయింగ్ టీచర్ దుంగల శ్యామ్ కుమార్ పర్యవేక్షించారు. చిల్డ్రన్స్ క్లబ్ అధ్యక్షులు కూనిరెడ్డి అరుణ, కార్యదర్శి రొంగల అరుణ్ కుమార్ మాట్లాడుతూ సమ్మర్ క్యాంపు ముగింపు సందర్భంగా ఈనెల 9 వ తేదీన జరిగే ముగింపు సభలో ఈ పోటీల్లో విజేతలందరికీ బహుమతులు అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కూనిరెడ్డి రవికుమార్, మంజుల, అమృత, సాయి, పవన్, సాయిరాం, మణికంత, బంగారం, నేహా, పూజిత పాల్గొన్నారు. **తాళ్లరేవులో...**కోరంగి మడ అడవిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్.భరణి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ వేత్త బొలిశెట్టి సత్యనారాయణ, నేషనల్ ఎన్విరాన్మెంట్ డైరెక్టర్ చిలుకూరి రామ్‌కుమార్, కాకినాడ పోర్ట్ ఆఫీసర్ ధర్మశాస్త్ర, ఎస్‌డిఎఫ్ఒ టి.అనూష, ఎఫ్ఆర్ఒ ఎస్ఎస్ఆర్.వరప్రసాద్, పెసింగి ఆదినారాయణ, పిల్లారిశెట్టి రాజేశ్వరి, పాల్గొన్నారు. **ఏలేశ్వరంలో...**మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం కోర్టు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు పరిధిలో మొక్కలు నాటారు. అనంతరం నూతన ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభకు మొక్కలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ కార్యదర్శి బొంగుళూరి మధుబాబు, కోర్ట్ సూపర్‌టెండెంట్ కాంతారావు, న్యాయవాదులు శిడగం శివ, కిలపర్తి శ్రీనివాస్, బిఎస్ఆర్, కుసుమంచి సూర్యప్రకాష్‌రావు పాల్గొన్నారు.

కోరంగి అభయారణ్యంలో ఆదిత్య వాలంటీర్లతో డిఎఫ్ఒ భరణి

చిన్నారికి ప్రశంసాపత్రాన్ని అందిస్తున్న అటవీ శాఖాధికారి భరణి

కార్టూ'నిజం'



తాళ్లరేవులో కూటమి శ్రేణుల సంబరాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

టిడిపి ముమ్మిడివరం నియోజకవర్గ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు విజయం సాధించిన సందర్భాన్ని పురష్కరించుకుని టిడిపి కూటమి నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ముమ్మిడివరం ఎఎంసి ఛైర్మన్ కుడుపూడి శివన్నారాయణ ఆధ్వర్యంలో పి.మల్లవరం పంచాయతీ పత్తిగొంది లో కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. పటవలలో భజన సత్తిబాబు ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సంబరాలు జరిపారు. మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు టిల్లపూడి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సుంకరపాలెంలో సందడి చేశారు. కోరంగి పంచాయతీ బొడ్డు చినవెంకటాయపాలెంలో వైదాడి శ్రీనివాస్, గాడిమొగ పంచాయితీలో కామాడి మాతరాజు, వైదాడి నూకరాజు ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. సుంకరపాలెం జంక్షన్‌లో మోపూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు చేశారు. అలాగే మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కట్టా త్రిమూర్తులు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు పొన్నమండ రామలక్ష్మి, ముత్యాల జయలక్ష్మి, కట్టా త్రిమూర్తులు, రాయుడు గంగాధర్, టేకుమూడి లక్ష్మణరావు. పిల్లి సత్తిబాబు, గంజా సూరిబాబు తదితరులు మాట్లాడారు.

బాణాసంచా కాలుస్తున్న టిడిపి శ్రేణులు

బాబుపై నమ్మకానికి నిదర్శనం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్‌పై వ్యతిరేకత, చంద్రబాబుపై నమ్మకంతోనే రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఇచ్చిన తీర్పు అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి అన్నారు. బుధవారం ఆయన స్వగృహంలో మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంత లక్ష్మితో కలిసి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. కూటమి విజయానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. రూరల్ నియోజకవర్గంలో సీటు పొత్తులో భాగంగా జనసేనకు రావటంతో పార్టీ శ్రేణులలో కొద్దిగా అసహనం ఉన్నా అందరినీ ఏకతాటిపై తీసుకువచ్చి కూటమి అభ్యర్థి పంతం నానాజీ గెలుపునకు కృషి చేశామన్నారు. కార్యకర్తల్లో చిన్న చిన్న అభిప్రాయ బేధాలు ఉన్నా అవన్నీ సరి చేశామని, పొత్తులో భాగంగా రాష్టంలో 31 సీట్లు ఇస్తే కాకినాడ రూరల్‌లో చేసినట్టు మరెక్కడా చేసి ఉండరనే రీతిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడ్డారని అన్నారు. తన కుటుంబం పార్టీ మారిపోతుందని తమపై బురదచల్లే ప్రయత్నాలు జరిగినా చలించకుండా సమిష్టి కృషితో ఉమ్మడి అభ్యర్థి పంతం నానాజీ 72 వేల ఓట్లకుపైగా ఆధిక్యంతో గెలిపించుకోగల్గామని అన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ఎంఎల్ఎ నానాజీ, తాము సంయుక్తంగా ప్రజల అవసరాలను తీర్చటానికి కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కర్రి వెంకటరాజు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దాయన రాంప్రసాద్, నాయకులు కాళ్ళ శ్రీను, మిరపల ప్రకాష్, యాళ్ల రాజా, పడమటి వీరబాబు, చల్మాజీ, కేశబోయిన ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న పిల్లి దంపతులు

సత్యదేవుని దర్శించుకున్న నూతన ఎంఎల్‌ఎలు

అన్నవరం దేవస్థానం నుంచి వస్తున్న యనమల దివ్య

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం వీర వెంకట సత్యనారాయణ దేవస్థానాన్ని నూతనంగా విజయం సాధించిన ఎంఎల్‌ఎలు జ్యోతుల నెహ్రూ, యనమల దివ్య కుటుంబీకులు సందర్శించారు. సత్యదేవుణ్ణి దర్శించుకున్నారు. బుధవారం ఇద్దరు ఎంఎల్‌ఎలు కుటుంబ సమేతంగా కొండపైకి విచ్చేశారు.ఈ సందర్భంగా వీరికి దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో వేద ఆశీస్సులు జరిపించి స్వామివారి ప్రసాదాన్ని, జ్ఞాపకను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కూటమి విజయం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. అఖండమైన ఆధిక్యతతో విజయాన్ని అందించిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వీరి వెంట మాజీ పిఆర్ఒ తులారాముడు, టెస్ట్ బోర్డు మెంబర్ మాజీ యనమల రాజేష్, కొండబాబు, స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మొక్కులు తీర్చుకున్న మహిళలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

టిడిపి రాజమండ్రి పార్లమెంట్ మహిళా కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి ఆధ్వర్యాన అన్నపూర్ణమ్మపేటలోని తోట వీధిలో వినాయకుని ఆలయంలో 108 మంది మహిళలు మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం మాలే విజయలక్ష్మి మాట్లాడుతూ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధిక సీట్లు గెలుపొందడంతో పాటు, ఆదిరెడ్డి శ్రీనివాస్ రాజమహేంద్రవరం సిటీ ఎంఎల్ఎగా విజయం సాధించడమే కాక అత్యధిక మెజార్టీ వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మీసాల నాగమణి, తురకల నిర్మల, బోను ఈశ్వరి, బి.ఆదిలక్ష్మి, మహిళలు కోన సత్య, నాగలక్ష్మి, చంద్రకళ, కష్ణవేణి, నాగలక్ష్మి, వీరవేణి, సూర్యకుమారి, జయ, భాను, సత్య, ఈశ్వరి, మహాలక్ష్మి, లక్ష్మి, పల్లా సత్యనారాయణ, వీరా రాము, రొక్కం మల్లేష్, పేరిశెట్టి సత్తిబాబు, కరాటి బాలా పాల్గొన్నారు.

టిడిపి యాత్రను అడ్డుకుంటున్న పోలీసులు

టిడిపి యాత్రను అడ్డుకున్న పోలీసులు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

తెలుగుదేశం పార్టీ విజయం నేపథ్యంలో పార్టీ నగర అధ్యక్షుడు రెడ్డి మణేశ్వరరావు తదితరుల ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన యాత్రను పోలీసులు అడ్డుకున్నారు. తిలక్ రోడ్డులోని ఒక దిష్టిబొమ్మకు మాజీ ముఖ్యమంత్రి జగన్ చిత్రాన్ని అతికించి పాడె ఎక్కించి ఈ యాత్ర చేపట్టారు. ఈ నేపథ్యంలో అక్కడే ఉన్న పోలీసులు యాత్రను అడ్డుకున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఇటువంటి యాత్రలు నిర్వహించకూడదంటూ నిలువరించారు.

19 మందిపై కేసు నమోదు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ఎన్నికల ఫలితాల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో ముమ్మిడివరం మండలం లంక ఆఫ్ తానేలంక గ్రామంలో రెండు గ్రూపుల మధ్య విభేదాలు చోటు చేసుకున్నాయి. ఆ రెండు గ్రూపులకు చెందిన 17 మందిపై కేసు నమోదు చేసి పోలీసు పికెట్ ఏర్పాటు చేశారు. ఎన్నికల ఫలితాల్లో కూటమి విజయం సాధించిన నేపథ్యంలో గ్రామానికి చెందిన కొప్పిశెట్టి సత్యానందం, కొప్పిశెట్టి మణి రామకష్ణల ఆధ్వర్యంలో విజయోత్సవం జరుపుకుంటున్నారు. అయితే ఆ సమయంలో అక్కడే ఉన్న కొక్కిరిగడ్డ సత్తిబాబుతో మాటామాటా పెరిగి వివాదానికి దారితీసింది. దీంతో రెండు గ్రూపులకు చెందినవారు ఘర్షణలకు దిగడంతో సత్తిబాబు గ్రూపునకు చెందిన ఎనిమిది మందిపై కొప్పిశెట్టి సత్యానందం గ్రూపునకు చెందిన 9 మందిపై కేసులు నమోదు చేశారు. ఆ గ్రామంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేసినట్లు ఎస్‌హెచ్ఒ జిబి.స్వామి తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ కె.హరిబాబు

పరిసరాల పరిశుభ్రతతో దోమల నివారణ

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

రానున్న వర్షాకాలంలో కీటక జనిత వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వ్యాధులు ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రత పాటించాలని డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ కె.హరిబాబు అన్నారు. మలేరియా వ్యతిరేక మాసోత్సవాలపై బుధవారం కంబాలపేట యుపిహెచ్‌సిలో నిర్వహించిన అవగాహనా కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ కె.హరిబాబు మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో కీటక జనిత వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి సంవత్సరం జరుపుతున్నట్టుగానే ఈ సంవత్సరం కూడా జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు, కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు మలేరియా నియంత్రణపై విస్తత అవగాహన కల్పిస్తున్నమన్నారు. ప్రతి పిహెచ్‌సి, సబ్ సెంటర్, విలేజ్ వార్డ్ సచివాలయం పరిధిలో బ్యానర్స్ ప్రదర్శించి నీటి నిల్వలు తొలగించాలని, ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని, వాడేసిన పాత టైర్స్, వాడేసిన కొబ్బరి బొండాల్లో నీటి నిల్వ లేకుండా చూడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొనేలా అవగాహన కలిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎంఒ వెంకటేశ్వర రావు, ఎస్‌యుఒ కల్నల్ సింగ్ ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న కటకంశెట్టి బాబి

నానాజీకి ఓటర్లు బ్రహ్మరథం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

కాకినాడ రూరల్ నియోజకవర్గ ఓటర్లు జనసేన పార్టీ అభ్యర్థి పంతం నానాజీకి అఖండమైన ఆధిక్యతతో బ్రహ్మరథం పట్టారని కాకినాడ రూరల్ టిడిపి కన్వీనర్ కటకంశెట్టి బాబీ అన్నారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి పాలనపై విసిగిపోయిన ప్రజలు తమ వ్యతిరేకతను ఈ ఎన్నికల్లో స్పష్టంగా చూపించారని అన్నారు. వైసిపికి చెందిన రోజాకు రాజకీయ బిక్ష పెట్టిందే టిడిపి అని, అటువంటి రోజా చంద్రబాబు, లోకేష్‌లను అనరాని మాటలతో దూషించిందని అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ సమయంలో రోజా బాణాసంచా కాల్చి స్వీట్స్ పంచిపెట్టడం వంటి సంఘటనలకు ఈ రోజున ప్రజలు ఆమెకు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. కాకినాడ రూరల్‌లో టిడిపి, జనసేన కార్యకర్తల సమిష్టి కృషితో పంతం నానాజీ అత్యధిక ఆధిక్యతతో విజయం సాధించారని అన్నారు. నానాజీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన అభినందనలు తెలిపారు.

ఘనంగా పర్యావరణ దినోత్సవం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం, ఉండ్రాజవరం

రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా తూర్పు, పశ్చిమ కనుమల్లోని వక్షజాతులను బుధవారం కళాశాలలో నాటారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ రామచంద్ర ఆర్‌కె. మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలని, మన భవిష్యత్తు తరాలకు మనమందించే నిజమైన సంపద పర్యావరణ సంరక్షణ అని పేర్కొన్నారు. వక్షశాస్త్ర విభాగం ఇన్‌ఛార్జి డాక్టర్ ఎ.శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాశాలలో వృక్ష సంపదను పెంచేందుకు తమ వంతు బాధ్యత వహిస్తామని, రానున్న రోజులలో అనేక రకాల అటవీ వృక్షజాతులను కళాశాలలో నాటి వాటిని సంరక్షిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యు ఎసి విభాగ సమన్వయకర్త డాక్టర్ ఎ.అన్నపూర్ణ, అధ్యాపకులు పాల్గొని మొక్కలను నాటారు.

ఉండ్రాజవరంలో మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

పర్యావరణ పరి రక్షణ బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని జిల్లా పాఠశాల విద్యా శాఖాధికారి కె.వాసుదేవరావు అన్నారు. రాజమహేంద్రవరం రూరల్, శాటిలైట్ సిటీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పర్యావరణ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాను రాను భూవాతావరణంలో పెనుమార్పులు సంభవిస్తున్నాయని, అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, అందుకు కారణం పచ్చదనం తగ్గిపోవడమే అన్నారు. వీలున్న ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి పెంచాలన్నారు. పచ్చని మొక్కలు వాతావరణంలో కార్బన్‌డైఆక్సైడ్‌ను పీల్చుకుని మనకు ప్రాణవాయువుని అందించడమే కాకుండా, ఉష్టోగ్రతల సమతుల్యతను కాపాడతాయి అన్నారు. విద్యార్థులతో పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. జిల్లా సమగ్ర శిక్షా ఆడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ఎస్.సుభాషిణి మాట్లాడుతూ విద్యార్థులు అందరూ పర్యావరణ పరిరక్షణ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్లాస్టిక్ వస్తువుల వాడకం తగ్గించాలని, ఇంటి వద్ద పెద్దలకు కూడా మొక్కల పెంపకం వల్ల ప్రయోజనాలు తెలియచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఎఎంఒ గౌరీ శంకర్, సిఎంఒ శ్రీనివాస్, జిల్లా సైన్స్ ఆఫీసర్ జివిఎన్ఎస్.నెహ్రూ, ఐఇ కో ఆర్డినేటర్ కనకబాబు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ నరసింహారెడ్డి, జిల్లా జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ కె.సతీష్ బాబు, ఎంజిసి కో ఆర్డినేటర్ ఆంజనేయులు, రూరల్ ఎంఇఒ-1 ఎ.దుర్గా తులసీదాస్, రూరల్ ఎంఇఒ-2 చందు కుమార్, పాఠశాల హెచ్ఎం రాజరాజేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన ప్రాణవాయువు, ఆక్సిజన్ పొందడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని, పర్యావరణం కలుషితం కాకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని ఉండ్రాజవరం ఎంఇఒ డి.శారదా జ్యోత్స్న అన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఉండ్రాజవరం మల్లిన వెంకట నరసమ్మ జెడ్‌పి బాలికల కళాశాలలో హెచ్ఎం కెఎస్‌కె.మాణిక్యాలరావు, ఎంఇఒ-1 సిహెచ్.సక్సేనా రాజుతో కలిసి ఆయన మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఫలాలను, గాలిని అందించే మామిడి మొక్కను నాటారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన పాఠశాల సిబ్బందిని, సక్సేనారాజు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో గత విద్యా సంవత్సరం నుంచి నడుపుతున్న బాలికల జూనియర్ కళాశాలలో ఎంపిసి, సిఇసి గ్రూపుల్లో చేరుతున్న బాలికలను విద్యాశాఖాధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.ఉదయభాస్కరరావు, కోట రామప్రసాద్, పి.నిరీక్షణ రాజు, బి.పద్మజారాణి, జి.అజూబా, ఎస్‌డి.శ్రీనివాసరావు, జి.మహేష్ కుమార్, సిహెచ్.దుర్గా వరప్రసాద్ పాల్గొన్నారు.

రాజమహేంద్రవరంలో మొక్కలు నాటుతున్న అధ్యాపకులు

యానాం వార్తలు

ఏర్పాట్లును పరిశీలిస్తున్న మల్లాడి కృష్ణారావు

నేడు పుదుచ్చేరి సిఎం రాక

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్.రంగసామి, పలువురు మంత్రులు, ఎంఎల్ఎలు గురువారం యానాం రానున్నట్లు మల్లాడి అభిమాన సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ అభిమాన నాయకుడు, ఓల్డ్ ఏజ్ హోం స్థాపకుడు మల్లాడి కృష్ణారావు 61వ పుట్టినరోజు వేడుకల్లో సిఎం రంగస్వామి పాల్గొంటారని తెలిపారు. పుట్టినరోజు వేడుకలు మల్లాడి స్వగృహం వద్ద ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మల్లాడి కృష్ణారావు తన 35 సంవత్సరాల రాజకీయ చరిత్రలో యానాం ప్రజా ప్రతినిధిగా, పుదుచ్చేరి శాసనసభలో మూడుసార్లు ఉత్తమ శాసనసభ్యునిగా, మూడుసార్లు క్యాబినెట్ మంత్రిగా, రెండుసార్లు కార్పొరేషన్ ఛైర్మన్‌గా, టిటిడి మెంబెర్‌గా, ప్రస్తుతం పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధిగా సేవలందించిన తమ అభిమాన నాయకుడికి ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన చక్రవర్తి చాగంటి కోటేశ్వరరావుచే ఆశీర్వచన పూర్వక ప్రవచనం ఉంటుందని తెలిపారు. విశాఖపట్నం, హైదరాబాద్ స్థానిక కళాకారులచే సాంస్కృతి కార్యక్రమాలు, విందును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా కేక్ కటింగ్, ఆత్మీయ కానుకలు బహుకరణ ఉంటాయన్నారు. యానాం ప్రజలందరూ మల్లాడి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మల్లాడి కష్ణారావు సభ ప్రాంగణాన్ని, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు.

చిన్నారులతో కలిసి నృత్యం చేస్తున్న ఉపాధ్యాయుడు

ముగిసిన బాలల వేసవి వినోదం

ప్రజాశక్తి - యానాం

స్థానిక మెట్టకూరు మదర్ థెరిస్సా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరుగుతున్న బాలల వేసవి వినోద కేంద్రం బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా జిల్లా చెకుముకి కన్వీనర్ ఎన్.అబ్బులు పర్యావరణంలోని అంశాలు గురించి పిల్లల్లో ఆలోచన రేకెత్తించే విధంగా ప్రశ్నోత్తరాలు పద్ధతిలో అవగాహన కల్పించారు. అనంతరం రాష్ట్ర పర్యావరణ కమిటీ కన్వీనర్ కెవివి.సత్యనారాయణ మాట్లాడుతూ జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వారోత్సవాలను జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తున్నదని తెలిపారు. ఈ మేరకు పర్యావరణ పరిరక్షణకు సంబంధించన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్, జెవివి యువ కార్యకర్త సతీష్, ట్రాన్స్‌పోర్ట్ రంగం నాయకులు కుంచె సత్యనారాయణ, టి.శ్రీనివాస్, వి.వాసు పాల్గొన్నారు.

ఈ నీరు తాగేది ఎలా..?

ప్రజాశక్తి - సామర్లకోట

'కరవమంటే కప్పకు కోపం... విడవమంటే పాముకు కోపం' అన్న చందంగా ఉంది సామర్లకోట మున్సిపాలిటీలో తాగునీటి సరఫరా తీరు. వేసవి కాలం ముగిస్తున్నా అడగంటిన ఫిల్టర్ బెడ్ చెరువు జలాలు, ఎంత ప్రయత్నించినా శుద్ధికాని జలాలతో అధికారులు కుస్తీలు పడుతున్నారు. అయినా సమస్య పరిస్కారం కావడం లేదు.

సామర్లకోట పట్టణంలో వేసవి ఎద్దడి కారణంగా ఫిల్టర్ బెడ్ చెరువులో జలాలు అడుగంటి పోవడంతో నాచుపట్టి ఆకుపసరు రంగులోకి మారిపోయాయి. అధికారులు ఎంత ప్రయత్నించినా మంచి ఫలితాలు రావడం లేదు. దీంతో ప్రజలకు రక్షిత తాగునీరు సరఫరా చేసే క్రమంలో పరిమితికి మించి ఆలమ్, క్లోరిన్ శాతాలను నీటిలో కలుపుతున్నారు. అదే ప్రజారోగ్యానికి ప్రమాదం అనుకుంటే తాజాగా జాగ్రత్త చర్యలు మరింత అధికం చేస్తూ ఏకంగా తాగునీటిలో అధిక శాతం బ్లీచింగ్ కలపడంతో బుధవారం కుళాయిల్లో సరఫరా అయిన నీరు బ్లీచింగ్

వాసన రావడంతో ఆ నీరు తాగెందుకు ప్రజలు భయపడుతున్నారు. మరో నాలుగు రోజుల్లో గోదావరి కాలువకు జలాలు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు శుద్ధికాకుండా, ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ఫిల్టర్ బెడ్ నీటిని నిలుపుదల చేసి బోరుల ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తే మంచిదనే వాదన విన్పిస్తోంది. అవసరమైతే బోరునీటిని కాచి చల్లార్చి తాగాలని పట్టణంలో ప్రచారం నిర్వహించి అప్రమత్తం చేస్తే కొంత ప్రయోజనం ఉంటుందనే వాదన లేకపోలేదు. అలాకాక ఇలా పరిమితికి మించి ఆలమ్, క్లోరిన్, బ్లీచింగ్‌లను కలిపి నీటిని సరఫరా చేస్తే ప్రజలు అనారోగ్యం పాలయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి.

బోరునీళ్లు ఇస్తామంటే ఒప్పుకోవడము లేదు

ఫిల్టర్ బెడ్ చెరువులో జలాలు పూర్తి స్థాయిలో శుద్ధికానందున ప్రజారోగ్యానికి హానీ కలగకుండా కెమికల్ టెక్నీషియాన్ సూచనలు తీసుకుని ఆలమ్, క్లోరిన్‌లను మరీ అధికంగా కాకుండా కలపాల్సి వస్తుందని మున్సిపల్ కమిషనర్ జె.రామారావు చెప్పారు. భూగర్భ జలాలు పూర్తి ఆరోగ్య కరమని నిపుణులు చెబుతున్నా అందుకు ప్రజలు ఒప్పుకోవడం లేదన్నారు. ఫిల్టర్ వాటర్ మాత్రమే సరఫరా చేయాలని పట్టుపడుతున్నందున చేసేది లేక ఇలా నీటిని సరఫరా చేస్తున్నామని, ప్రతీరోజు ఉదయం, సాయంత్రం ఫిల్టర్ బెడ్ వద్ద నీటి శుద్ధి పనులను పరిశీలిస్తున్నట్టు చెప్పారు. మంగళవారం ఎన్నికల ఓట్ల లెక్కింపు విధుల్లో ఉన్న కారణంగా ఫిల్టర్ బెడ్ వద్దకు వెళ్లడం కుదరలేదన్నారు. ఒకవేళ ఈ రోజు కుళాయిల్లో వచ్చిన తాగునీటిలో బ్లీచింగ్ శాతం అధికంగా ఉన్నట్టు వస్తున్న సమాచారంపై పరిశీలన జరిపి ఆరోగ్య వంతమైన తాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

చినరాజప్పను అభినందిస్తున్న అభిమానులు

చినరాజప్పకు అభినందనల వెల్లువ

ప్రజాశక్తి - సామర్లకోట

పెద్దాపురం నియోజక వర్గం నుంచి మూడో దఫా విజయం సాధించిన నిమ్మకాయల చినరాజప్పకు అభినందనలు వెల్లువలా వస్తున్నాయి. మండలంలోని అచ్చంపేటలో ఉన్న ఆయన స్వగృహానికి నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు నాయకులు, పార్టీ కౌన్సిలర్‌లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మాజీ కౌన్సిలర్‌లు, పలు శాఖల అధికారులు, ఉపాధ్యాయ సంఘాలు నాయకులు రాజప్పను కలిసి పూలమాలలతో ముంచెత్తారు. శాలువాలు కప్పి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా రాజప్ప మాట్లాడుతూ రానున్న అయిదేళ్ల కాలంలో నియోజక వర్గం అభివృద్ధి విషయంలో మీరంతా నాతోపాటే ఉండి పూర్తి సహకారన్ని అందించాలని, తద్వారా నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.

ఘనంగా మాడుగులమ్మ జాతర ఉత్సవాలు

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని హుస్సేన్‌పురం గ్రామదేవత మాదుగులమ్మ జాతర ఉత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలను పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చిన రాజప్ప కుమారుడు నిమ్మకాయల రంగనాగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రంగనాగ్ ఆలయ కమిటీ నాయకులు సాధారంగా స్వాగతం పలికి సత్కరించారు. జాతర సందర్భంగా చేపట్టిన పలు కార్యక్రమాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 9వ తేదీ ఆదివారం ఆలయం వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ నాయకులు తెలిపారు. ఈ ఉత్సవాల్లో ఆలయ కమిటీ నాయకులు పుప్పాల నాయుడు, పుప్పాల శ్రీను, కోట అప్పారావు, పుప్పాల అప్పారావు, చల్లా బుజ్జి, అధిక సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

జ్యోతులను కలిసిన ఆదిత్య సతీష్‌ఊరెడ్డి

ప్రజాశక్తి - గండేపల్లి

నెహ్రూని అభినందిస్తున్న సతీష్ రెడ్డి

జగ్గంపేట నియోజకవర్గ ఎంఎల్ఎగా విజయాన్ని సాధించిన జ్యోతుల నెహ్రూను అభినందించేందుకు మండలం నుంచి పెద్దఎత్తున టిడిపి శ్రేణులు తరలివెళ్లారు. మండల టిడిపి నాయకులు పోతుల మోహనరావు, పరిమి బాబు, కందుల చిట్టిబాబు, కోర్పు సాయి, తేజ జాస్తి వసంత్ మరియు యువసేన, సుంకపల్లి రమేష్, తదితర మండల నాయకులు కార్యకర్తలు టిడిపి కార్యాలయానికి చేరుకుని పూలమాలలు వేసి అభినందించారు. అదేవిధంగా మండలంలో సూరంపాలెం ఆదిత్య విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ సతీష్‌రెడ్డి మర్యాదపూర్వకంగా జ్యోతులను కలిసి అభినందించారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలం మండలం తాళ్లరేవు పంచాయతీ పెంకే వారి పేట ప్రాంతంలో కరెంటు స్తంభం నుంచి తెగిపడిన విద్యుత్ తీగ తగిలి ఒక వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు తాళ్ళరేవు పంచాయతీ పెంక్ వారి పేట కాలనీ స్మశానం దంపలో నివాసం ఉంటున్న కృష్ణకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

KANAKADURGA
FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్: 2-1-81, ఫస్ట్‌ఫ్లోర్, హనుమాన్ కాంప్లెక్స్, కెఎన్ఎఫ్ మెయిన్‌రోడ్డు, ఖజానా జ్యూయలరీ ప్రక్కన, అమలాపురం.
- ఫస్ట్‌ఫ్లోర్, పద్మజ థియేటర్ రోడ్డు, మల్కిపురం
- ఫస్ట్‌ఫ్లోర్, ద్వారకా కాంప్లెక్స్, బస్టాప్ ఎదురు, విక్టరీ గార్డెన్ ప్రక్కన, రావులపాలెం. - D.no:6-7-21/8, first floor, Sai Complex, Opp.Viveka Junior College, Balaji Road,Tuni

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-06-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 367.00 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు #238-4-11, Subbammadevi High School Road, Opp.Zed Labs, R.R.Peta, Eluru. నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాలొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వేంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీస్
KANAKADURGA FINANCE LIMITED
#238-4-11,Subbammadevi High School Road, , Opp.Zed Labs,R.R.Peta, Eluru-534 002.
Contact person, area manager, p.hemanth kumar 8074656196

ఆర్యాపురం కో-ఆపరేటివ్ బ్యాంక్ ఎన్నికలకు నోటిఫికేషన్

రాజమహేంద్రవరం రూరల్:

ఆర్యాపురం కో ఆపరేటివ్ బ్యాంక్ పాలకవర్గం ఎన్నికలను జులై 20న జరపా లని జిల్లా కలెక్టర్ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. ఎన్నికల అధికారిగా డివిజనల్ సహకార అధికారి వి.కృష్ణ కాంత్‌ను నియమించారు. జులై 11న నామినేషన్లు స్వీకరి స్తామని, 13వ తేదీలోగా ఉప సంహరిం చుకోవాలని తెలిపారు. అర్హత గల ఓటర్ల జాబితా తయారు చేయడానికి ఎన్నికల షెడ్యూల్ ప్రకారం జులై 4వ తేదీన తుది జాబితాను ప్రకటించడానికి కార్యాచరణ చేపడుతున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

కూటమికి సర్పంచుల మద్దతు

ప్రజాశక్తి-అంబాజీపేట

. పంచాయతీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యంపరచడంలో సర్పంచ్‌లు అందరూ వైసిపి ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు శ్రమించారని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి, పుల్లేటికుర్రు సర్పంచ్ జల్లి బాలరాజు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు గ్రామ ప్రజల పౌరుల ప్రమేయం లేకుండా సచివాలయం, వాలంటీర్ల ద్వారా ప్రజలకు చేరవేసి అగౌరవ పరచడంతో వైసిపికి ప్రతిపక్ష హోదా దక్కకుండా రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సర్పంచులు పనిచేశారని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వంలో కొంతమంది సర్పంచులు ఎంఎల్ఎలుగా గెలుపొందారని గుర్తు చేశారు. గ్రామాభివృద్ధి, దేశాభివృద్ధి అని ప్రజలతో ఎన్నుకోబడిన సర్పంచులతో మమేకమైతేనే ఏ ప్రభుత్వమైనా మనుగడలో ఉంటుందన్నారు.

వృద్ధులకు నిత్యావసర సరుకుల పంపిణీ

ప్రజాశక్తి-అమలాపురం(అల్లవరం)

ఇటీవల రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో కూటమి విజయదుందుభి మోగించింది. ఈ సందరర్భంగా కొమరగిరిపట్నం గ్రామంలో జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు పేదలకు, వృద్ధులకు సుమారు 100 మందికి నిత్యావసర సరుకులను బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో తిరుమల రమేష్, అప్పన శ్రీను, లింగం సతీష్, అడ్డాల దుర్గారావు, ఆకుల లోవరాజు, సుంకర సతీష్, కొమ్ముల పవన్, ఆకుల నాగశ్రీను, చవటపల్లి రవి, పలచోళ్ళ వేణు తదితరులు పాల్గొన్నారు.

చొప్పెల్లలో జనసేన ర్యాలీ

ప్రజాశక్తి-ఆలమూరు

కూటమి అభ్యర్థి కొత్తపేట ఎంఎల్ఎగా బండారు సత్యనందరావు విజయం సాధించడంతో మండలంలోని చొప్పెల్లలో జనసేన మండల కన్వీనర్ సూరపరెడ్డి సత్య ఆధ్వర్యంలో స్థానిక నాయకులు బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అలాగే ర్యాలీగా కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు, కొత్తపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావును కొత్తపేటలో వారి నివాసాల వద్ద కలసి అభినందనలు తెలియజేశారు.

లీలా కృష్ణకు అభినందనలు

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

మండపేట ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు విజయానికి కృషి చేసిన జనసేన పార్టీ ఇంచార్జి వేగుళ్ల లీలా కృష్ణకు బుధవారం నియోజకవర్గ జనసేన, టిడిపి నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలిపారు. ఆయన స్వగృహమైన వల్లూరులో నియోజకవర్గ నలుమూలల నుంచి వచ్చిన కూటమి శ్రేణులు లీలాకృష్ణ కు శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

IN THE COURT OF THE 4th ADDL. DISTRICT AND SESSIONS JUDGE :: KAKINADA
G.O.P. No. 17 / 2024

(In the matter of minor male child by name Karri Rohit, S/o. Late Karri Ramu, aged 11 years, Student, Aadhar No.5665 9747 6213, R/o. D.No.4-128, Karrivari Street, Near Padmasri School, Thimmapuram Village, Kakinada Rural Mandal, Kakinada District)

Between:
Smt. Karri Uma Prasanthi ...Petitioner
and
Nil ...Resondent

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ గారి కుమారుడైన Karri Rohit మైనరు అయినందున పిటిషనర్ Karri Uma Prasanthi గార్డియన్ అయి ఉండి, సదరు మైనరు కుమారుని చదవు మరియు ఇతర ఖర్చుల నిమిత్తం ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని అమ్ముట కొరకు పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున ఈ క్రింది తెల్పిన ఆస్థి విక్రయం గురించి ఎవరికైనా, ఏ విధమైన ఆక్షేపణలు లేదా అభ్యంతరములు ఉన్న యెడల ది.**20-06-2024** తేదీకి పైన తెల్పిన కోర్టులో ఉదయం **10.30** ని॥లకు హాజరయి ఆక్షేపణలు తెలియ జేయవలెను.

SCHEDULE: East Godavari District, Present Kakinada District, Kakinada Rural Mandal, Samalkot Sub-Registry, Thimmapuram Gram Panchayat, Thimmapuram Village, Grama Kantam, S.No.189, Old D.No.4-103/1, New D.No.4-128, Assessment No.880, Bangala Tiled House, RCC Bath Rooms situated in a site of 168.79 sq.yds., or 141.78 sq.mtrs., situated within the following boundaries:

East: Ft.28.0 inches or 8.54 mtrs. - Site belongs to Vakada Babu Rao, **West:** Ft.28.0 inches or 8.54 mtrs. - Dari Margam, **North:** Ft.56.0 inches or 17.08 mtrs. - Prahari Wall belongs to Vakada Narayana Murthy some extent and prahari belongs to Jatla Sathiraju remaining extent, **South:** Ft.55.0 inches or 16.92 mtrs. - House belongs to Karri Trimurthulu.

Within the above bounded site of 168.79 sq.yds., or 141.78 sq.mtrs. with Bangala Penkutillu, RCC Bathrooms, doors, doorways, roof, windows, almaralu entired house whole fixtures, electrical fittings, electricity service No.1455757501000464, with common path way, water source & entire easementary rights thereof.

K.SATYANARAYANA, Advocate
Kakinada, Cell: 9866520284

మాథ్స్‌పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరంలో బుధవారం విద్యార్థులకు మాథ్స్‌పై అవగాహన కల్పించారు. గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ శిబిరంలో ఉపాధ్యాయుడు జి.లక్ష్మీనారాయణ లెక్కల్లో అనేక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే నీతి కథలను విద్యార్థులతో చదివించారు. స్పోకెన్ ఇంగ్లీష్‌లో అవగాహన కల్పించారు.

IN THE COURT OF THE V ADDL. JUNIOR CIVIL JUDGE, KAKINADA
O.S.No. 820 / 2023

Between:
Nangana Satyavathi ...Plaintiff
and
Katta Lakshmi & others ...Defendants

To: Defendants:
D2: Katta Lavanya, D/o. Late Yedukondalu D.No.70-5-47, Near Saibaba Temple, Ramanayyapeta, Kakinada
D3: Katta Venkata Satish Kumar, S/o. Late Yedukondalu, D.No.70-5-47, Near Saibaba Temple, Ramanayyapeta, Kakinada.

పై నెంబరు దావాలో 2వ మరియు 3వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారాను, పోస్టల్ ద్వారాను ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**20-06-2024** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
గింజాల చక్రవర్తి
అడ్వకేట్, కాకినాడ
సెల్: 9959542007

మహారాజశ్రీ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కాకినాడ
E.P. No.121/2022
in O.S.No.702/2020

Between:
మహ్మద్ భాషా ...DHr
మరియు
సాగిరాజు రవికుమార్ (died) మరియొకరు ...JDrs

To:
JDr-2: సాగిరాజు విజయలక్ష్మి, W/o. సాగిరాజు రవికుమార్ (died), వయస్సు 39 సం॥లు, బిజినెస్, R/o. డో.నెం.3-222, గుడాలవారి సత్రం రోడ్, నందనవనమ్ వెంచర్, కొవ్వాడ గ్రామం, కాకినాడ రూరల్ మండలం.

పై నెంబరు అమలు గ్రంథములో 2వ JDr అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు సేల్ నోటీసులు పంపినను తీసుకొనక ఉద్దేశ పూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.20-06-2024వ తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల పై అమలు గ్రంథము మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
కొయ్యి దమయంతి, కొయ్యి నాగజ్యోతి
అడ్వకేట్స్, కాకినాడ, సెల్: 6301554476

In the Court of the Principal Senior Civil Judge, Kakinada
O.S. No. 66/2024

Between:
Pasala Veera Venkata Prasad ***...Plaintiff***
AND
Nunna Sailakshmi and another ***...Defendants***

To:
D-1: Nunna Sailakshmi, W/o. Suryanarayana, Hindu, aged 41 years, R/o. D.No. 4-157, Gandredu, Pedapudi Mandal, Kakinada District.
D-2: Nunna Veera Ajay, S/o. Suryanarayana, Hindu, aged 20 years, R/o. D.No. 4-157, Gandredu, Pedapudi Mandal, Kakinada District.

పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారాను, పోస్టల్ ద్వారాను ఎన్నిసార్లు దావా సమన్లు పంపిన మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 20-6-2024 తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
K.V.S.V.LAKSHMAJI RAO
Advocate, Kakinada
Cell: 9866211196

In the Court of the Principal Senior Civil Judge, Kakinada
I.A. No. 144/2024
O.S. No. 66/2024

Between:
Pasala Veera Venkata Prasad ***...Petitioner/ Plaintiff***
AND
Nunna Sailakshmi and another ***...Respondents/Defendants***

To:
R-1: Nunna Sailakshmi, W/o. Suryanarayana, Hindu, aged 41 years, R/o. D.No. 4-157, Gandredu, Pedapudi Mandal, Kakinada District.
R-2: Nunna Veera Ajay, S/o. Suryanarayana, Hindu, aged 20 years, R/o. D.No. 4-157, Gandredu, Pedapudi Mandal, Kakinada District.

పై నెంబరు పిటిషనులో 1వ మరియు 2వ రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారాను, పోస్టల్ ద్వారాను ఎన్నిసార్లు నోటీసులు పంపిన మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 20-6-2024 తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై పిటిషను మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
K.V.S.V.LAKSHMAJI RAO
Advocate, Kakinada
Cell: 9866211196